# జనవాహిని




ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 | సంచిక :101 | శనివారం, 10 , ఫిబ్రవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-

# భారతరత్నం మన పివి





### పివి,చరణ్‌సింగ్,స్వామినాథన్‌లకు భారతరత్న
### ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
### ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
### పివి దార్శనికతను కొనియాడిన ప్రధాని మోడీ

దేశాన్ని ఆర్థిక అస్థిరత నుంచి సుస్థిరతకు మళ్లించి..ప్రపంచం ముందు గర్వంగా తలెత్తుకుని నిలిచేలా చేసిన భారత మాజీ ప్రధాని, తెలుగు తేజం పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించింది. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు.

## ఓటుకు నోటు కేసును భోపాల్‌కు బదలాయించాలి

### సుప్రీంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి పిటిషన్
### రేంవత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన సుప్రీం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్ నుంచి కేసు విచారణ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు మార్చాలని ట్రాన్స్ఫర్ పిటిషన్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది.





## కెసిఆర్ కుటుంబంలో లాగే మూడు పదవులు

### పార్టీ అనుమతిస్తే కొడుకు భద్రారెడ్డిని దింపుతా
### మల్కాజిగిరి నుంచి పోటీకి దింపే ఆలోచన
### రాజకీయాలు వదిలితే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తా
### మాజీమంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

:కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్టు మా కుటుంబం నుంచి కూడా మూడు పదవులు ఉండాలని అనుకున్నట్లు మాజీమంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ అధినేత ఆదేశిస్తే.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు మా కుమారుడు భద్రారెడ్డి సిద్ధంగా ఉన్నాడని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు.

# కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం

### ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు

### జగన్‌తో లాలూచీ రాజకీయాలు
### రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన
### మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు
### ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు
### వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టిజిగా మార్పు
### తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు
### గ్రూప్ పరీక్షలు నిర్వహించి తీరుతాం
### అసెంబ్లీ వేదికగా సిఎం రేంవత్ రెడ్డి వెల్లడి



కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్‌దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపిందెవరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షింగా కృష్ణాజలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరవీరులకు జరిగిన అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌ను ఏకి పారేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పించనున్న భట్టి

### కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత
### బిఆర్ఎస్ ఆరోపణలు తిప్పికొట్టిన సిఎం
### హరీష్ వ్యాఖ్యలను తప్పపట్టిన ఉత్తమ్
### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం



శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమవుతుందని తెలిపారు. సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. మండలిలో శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెడతారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలు మోడీ నాయకత్వాన్ని బలపరచాలి

### కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



బీఆర్ఎస్ కార్యకర్తలు రాష్ట్రం, దేశ ప్రయోజనాల దృష్ట్యా మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో అసందర్భంగా మారిందన్నారు. మహారాష్ట్రలో, ఇతర రాష్ట్రాల్లో పార్టీ కార్యాలయాలకు తాళం వేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ రేపు అదే పరిస్థితి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారం ఎలా ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి ఎత్తుగడలతో ముందుకెళ్లాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ఎలా ఉండాలనేదానిపై ఎన్నికల మీటింగ్ లో చర్చ జరిగిందన్నారు. కార్యకర్తల నుంచి ఎంపీ అభ్యర్థులకు సంబంధించి వివరాలు సేకరించామన్నారు.

## వ్యంగ్యం ఎక్కువ.. వ్యవహారం తక్కువ

### అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తాం
### అసెంబ్లీలో మంత్రి హరీష్ రావు



మీ మాటల్లో వ్యంగ్యం ఎక్కువైంది. వ్యవహారం తక్కువైంది. చక్కగా మాట్లాడితే తప్పకుండా సహకరిస్తాం అని హరీశ్‌రావు చెప్పారు. ఈ రోజు గొప్పదినం. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వడం మనందరికీ గర్వకారణం. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిస్తే.. ఈ సభలో ఏగక్రీవ తీర్మానం చేసి కేంద్రా ంచుకోవాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీని పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ ఘాట్‌ను ఏర్పాటు చేసింది. అసెంబ్లీలో పీవీ చిత్రపటం ఏర్పాటు చేశాం. పీవీ కుమార్తె సురభి వాణిదేవీకి ఎమ్మెల్సీ ఇచ్చాం. పీవీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాం. భారతరత్న ఇవ్వాలని నినందించం.. అది నిజం కావడం మనందరికీగర్వకరణం. ఈ నేపథ్యంలో కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపె÷-టటె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.

మిగత

వివరాలు 2లో..



# కెసిఆర్ కుటుంబంలో లాగే మూడు పదవులు

పార్టీ అనుమతిస్తే కొడుకు భద్రారెడ్డిని దింపుతా

మల్కాజిగిరి నుంచి పోటీకి దింపే ఆలోచన

రాజకీయాలు వదిలితే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తా

మాజీమంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్టు మా కుటుంబం నుంచి కూడా మూడు పదవులు ఉండాలని అనుకున్నట్లు మాజీమంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ అధినేత ఆదేశిస్తే.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు మా కుమారుడు భద్రారెడ్డి సిద్ధంగా ఉన్నాడని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎంపీ టికెట్ కోసం సీఎం రేవంత్‌రెడ్డిని జగ్గారెడ్డి పొగుడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఫోకస్ కావడం కోసం నా పేరు ప్రస్తావిస్తున్నారు. మల్లారెడ్డి పేరు చెప్పకపోతే జగ్గారెడ్డిని ఎవరూ పట్టించుకోరు. గతంలో రేవంత్‌రెడ్డిపై ఆయన చేసిన విమర్శలు అందరికీ గుర్తున్నాయి. గోవాలో నాకు హోటల్ ఉంది. రాజకీయాల నుంచి తప్పుకొంటే అక్కడికే వెళ్లి ఎంజాయ్ చేస్తా. మనిషి జీవితం ఒకేసారి వస్తుంది.. ఎంజాయ్ చేయాలి'అని పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాలతో పాటూ సోషల్ మీడియాలోనూ సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఉండే మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తాజాగా ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చిట్ చాట్‌లో భాగంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్లు.. మా కుటుంబం నుంచి మూడు పదవులు ఉండాలని అనుకున్నామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ కుమారుడు భద్రారెడ్డిని మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చెయ్యడానికి తమ కొడకు సిద్ధమని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి ఎంపీ టికెట్ కోసం రేవంత్ రెడ్డిని పొగుడుతున్నారని చెప్పారు. జగ్గారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగ్గారెడ్డి ఫోకస్ కావడం కోసమే తన పేరును వాడుకుంటున్నాడని, తన పేరు ఎత్తకపోతే ఆయన్ను ఎవరూ పట్టించుకోరని తెలిపారు.

గతంలో రేవంత్ రెడ్డిని తిట్టిన మాటలు అందరికీ గుర్తే ఉన్నాయని గుర్తు చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ కోసం రంజిత్ రెడ్డి కర్చీఫ్ వేసుకున్నారని, అది తెలిసి పట్నం మహేందర్ రెడ్డి అలెర్ట్ అయ్యారని చెప్పారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ కోసమే.. పట్నం మహేందర్ రెడ్డి రేవంత్ రెడ్డిని కలిశారనన్నారు. తనకు గోవాలో హోటల్ ఉందని, రాజకీయాలు నుంచి తప్పుకొంటే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తానని చెప్పారు. మనిషి జీవితం ఒకేసారి వస్తుందని, ఎంజాయ్ చేయాలంటూ మల్లారెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# వ్యంగ్యం ఎక్కువ.. వ్యవహారం తక్కువ

అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తాం

అసెంబ్లీలో మంత్రి హరీష్ రావు

మీ మాటల్లో వ్యంగ్యం ఎక్కువైంది. వ్యవహారం తక్కువైంది. చక్కగా మాట్లాడితే తప్పకుండా సహకరిస్తాం అని హరీశ్‌రావు చెప్పారు. ఈ రోజు గొప్పదినం. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వడం మనందరికీ గర్వకారణం. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిస్తే.. ఈ రోజు కేంద్రం వారికి భారతరత్న ఇచ్చినందుకు ఈ సభలో ఏగక్రీవ తీర్మానం చేసి కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పాలి. మన పీవీ గౌరవాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీని పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ ఘాట్‌ను ఏర్పాటు చేసింది. అసెంబ్లీలో పీవీ చిత్రపటం ఏర్పాటు చేశాం. పీవీ కుమార్తె సురభి వాణిదేవీకి ఎమ్మెల్సీ ఇచ్చాం. పీవీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాం. భారతరత్న ఇవ్వాలని నినదించం.. అది నిజం కావడం మనందరికీ గర్వకారణం. ఈ నేపథ్యంలో కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శాసనసభలో పదేపదే బీఆర్ఎస్ నాయకత్వాన్ని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ ఏదైనా మాట్లాడితే.. అగ్గిపె÷-టటె ముచ్చట తీసుకువస్తారు. అది సరికాదని హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఏదన్నా మాట్లాడితే.. అగ్గిపెట్టె ముచ్చట తీసుకువస్తారు. నాడు అమరవీరులకు కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించలేదు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించలేదు. కాంగ్రెసోళ్లు అమరవీరుల పాడే మోసినోళ్లు కాదు. తుపాకులతో ఉద్యమకారులను బెదిరించిన మీకు తెలంగాణ పోరాటం, అమరవీరులకు గురించి తెలుస్తదని అనుకోను. ఇక అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాగా ఈ అగ్గిపె÷-టటె ముచ్చట మాట్లాడటం బంద్ చేయండి. తమను కించపరిచి, రాజకీయంగా విమర్శిస్తాం అనుకుంటే.. అది మీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని హరీశ్‌రావు అన్నారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో సభను తప్పుదోవ పట్టించారు సీఎం రేవంత్ రెడ్డి. పదేండ్లలో కిలోమీటర్ తవ్వారు అని మొన్న ప్రెస్‌మీట్‌లో రేవంత్ చెప్పారు. ఈ పదేండ్లలో కిలోమీటరున్నర తవ్వారు అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 కిలోమీటర్లు తవ్వినట్లు హరీశ్‌రావు గుర్తు చేశారు. దీన్ని సీఎం కరెక్షన్ చేసుకోవాలి. ఇంకోసారి మాట్లాడేప్పుడు అవగాహనతో మాట్లాడాలని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. నాగార్జున సాగర్ విషయంలో కూడా సీఎం సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని హరీశ్‌రావు పేర్కొన్నారు. శ్రీశైలం ఏపీ ప్రభుత్వం కంట్రోల్‌లో, నాగార్జున సాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్‌లో ఇచ్చారు. ఎన్నికలు జరిగే సమయంలో సాగర్‌ను ఏపీ కంట్రోల్‌లోకి తీసుకుంది. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సీఆర్పీఎఫ్ భద్రతలో సాగర్ ఉంది. శ్రీశైలం కూడా ఏపీ హయాంలో ఉంది. సాగర్‌ను తెలంగాణ ఆధీనంలోకి తీసుకునేందుకు కృషి చేయాలి. దీనికోసం సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలు మోడీ నాయకత్వాన్ని బలపరచాలి

కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

బీఆర్ఎస్ కార్యకర్తలు రాష్ట్రం, దేశ ప్రయోజనాల దృష్ట్యా మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో అసందర్భంగా మారిందన్నారు. మహారాష్ట్రలో, ఇతర రాష్ట్రాల్లో పార్టీ కార్యాలయాలకు తాళం వేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ రేపు అదే పరిస్థితి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారం ఎలా ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి ఎత్తుగడలతో ముందుకెళ్లాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ఎలా ఉండాలనేదానిపై ఎన్నికల మీటింగ్ లో చర్చ జరిగిందన్నారు. కార్యకర్తల నుంచి ఎంపీ అభ్యర్థులకు సంబంధించి వివరాలు సేకరించామన్నారు. ప్రాబబుల్స్ లిస్ట్ రెడీ అయ్యాదని, త్వరలోనే అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. బీజేపీ పార్టీ ప్రకటించే మొదటి జాబితాలో తెలంగాణ సీట్లు కూడా ఉంటాయి. తెలంగాణలో 17 సీట్లలో పోటీ చేస్తాం.. మెజార్టీ సీట్లు గెలుస్తామన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. ప్రజలనుంచి సానుకూల స్పందన కనబడుతోందన్నారు. మా ప్రతిపక్షాలు నైరాశ్యంగా ఉన్నాయన్నారు. వారికి తమ భవిష్యత్తు అంధకారంలో కనబడుతుందన్నారు. గ్రామస్థాయిలో చేరికల పై దృష్టి పెట్టామన్నారు. ఎంపి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పీఎం మోడీ పార్లమెంట్ ఉభయ సభల్లో కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకం అనే విషయాన్ని వివరించారన్నారు. రిజర్వేషన్లను నెహ్రూ అడ్డుకున్న విషయాన్ని బట్టబయలు చేశారని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ, బిసి రిజర్వేషన్లకు నెహ్రూ వ్యతిరేకించారని..కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోయిందని మండిపడ్డారు. మోడీ కులం పై ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ కులంపై రాహుల్ తప్పుడు వాఖ్యలు, అసంబద్ధ వాఖ్యలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మోడీ ముఖ్యమంత్రి అయ్యాక ఓబీసీ లో ఆయన కులం చేరింది అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీతో పాటూ ఓబీసీ సమాజానికి రాహుల్ క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీ కులగణనను ఎక్కడా అడ్డుకోలేదు.. అడ్డు పడలేదన్నారు.

# పివికి భారతరత్న తెలంగాణకు గర్వకారణం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కింది. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించింది. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారాన్ని శుక్రవారం ప్రకటించింది. దీంతో పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పీవీకి భారత రత్న ప్రకటించడంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ చేసిన డిమాండ్‌ను గౌరవించి పురస్కారం ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. భారత మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావుకు భారతరత్న ప్రకటించడం పట్ల కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి కేసీఆర్ ట్వీట్ చేశారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఎక్స్ వేదికగా కేసీఆర్ మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పీవీ నరసింహా రావుకు భారతరత్న ఇవ్వాలనే ప్రధాని మోదీ నిర్ణయం తెలంగాణ ప్రజలకు ఎంతో షంతోషాన్ని కలిగించిందని కేసీఆర్ పేర్కొన్నారు. యావత్ తెలంగాణ గర్వించదగ్గ విషయమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తన (ఎక్స్) ఖాతాలో పేర్కొన్నారు. పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, బహుభాషా కోవిదుడని, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి అని ఆయన కొనియాడారు. స్వరాష్ట్రంలో పీవీకి బీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత గౌరవాన్నిచ్చిందని, ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందని, ఏడాదిపాటు పీవీ శత జయంతి ఉత్సవాలను నిర్వహించిందని హరీశ్‌రావు గుర్తుచేశారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని మొదటిసారి డిమాండ్ చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా పీవీని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు 'తెలంగాణ ముద్దు బిడ్డ' అని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బీఆర్ఎస్ డిమాండ్‌ను గౌరవించి పీవీకి భారతరత్న ప్రకటించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం ప్రకటిండం సంతోకరమైన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక (ఎక్స్) ఖాతాలో ఆయన పోస్టు పెట్టారు. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో గతంలో పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలు నిర్వహించామని, అప్పటి నుంచే తాము పీవీకి భారతరత్న పురస్కారం ప్రటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ గుర్తుచేశారు. అదేవిధంగా.. పీవీకి భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ గత ఏడాది జూన్‌లో పెట్టిన ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు. మాజీ ప్రధాని తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటించడంపై బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు

కే.కేశవరావు హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పీవీకి భారతరత్న ఇవ్వండపట్ల దేశమంతా హర్షిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్నను ప్రకటించడాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వాగతించారు. ఇది తెలంగాణా ప్రజలకు దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు అరుదైన గౌరవం దక్కిందని మాజీ ఐఎఎస్ కెవి రమణాచారి హర్షం వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న వరించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆలస్యంగా అయినా ఆయన సేవలను కేంద్రం గుర్తించిందని, అందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. పీవీ నర్సింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం గర్వంగా ఉందిన కేంద్రమాజీమంత్రి ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. పివిని భారతరత్న వరించడం తెలంగాణకు ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణమని అన్నారు.

# షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో ఒక సారి గమనించాలి

షర్మిలపై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు

షర్మిల పై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మంత్రి రోజా విశాఖలో మాట్లాడుతూ.. షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో ఒక సారి గమనించాలని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని జైలు పాలు చేసిన పార్టీతో చేతులు కల్పి అన్యాయం చేశారన్నారు. షర్మిల గారికి సలహా ఇస్తున్నానని, ఇప్పుడు తెలంగాణాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి నుండి మనకి రావాల్సిన 6 వేల కోట్లు అని, ఉమ్మడి ఆంధ్ర హయాంలో ఏపీకి రావాల్సిన లక్ష 80 కోట్ల ఆస్తులు రాబాట్టాలన్నారు. టూర్ లు పెట్టి ప్రచారం చేస్తున్నారని, తెలంగాణలో పోరాటం చేస్తా అని చెప్పి కాంగ్రెస్ లో విలీనం ఎందుకు చేసిందో షర్మిల చెప్పాలన్నారు మంత్రి రోజా.ఏపీలో ఏ లబ్ది పొందడానికి కాంగ్రెస్ తరుపున ప్రచారం చేస్తున్నారో షర్మిల చెప్పాలని, రాజశేఖర్ రెడ్డి గారు బతికి ఉంటే కాంగ్రెస్ మీద ఉమ్మేసి వాళ్ళు అని చెప్పి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్ లో మళ్ళీ జాయిన్ అయ్యారో చెప్పాలని మంత్రి రోజా వ్యాఖ్యానించారు. గట్స్ ఉన్న నాయకుడు జగన్. చంద్రబాబు, లోకేశ్, టీడీపీని జాకీలు పెట్టి లేపినా జాకీలు విరిగిపోతున్నాయి. వయసులో చిన్నవాడైన అమిత్ షా కాళ్లను చంద్రబాబు పట్టుకోవడం సిగ్గుచేటు. బాబు మా చిత్తూరు జిల్లాలో పుట్టడం సిగ్గుచేటు. అని మంత్రి దుయ్యబట్టారు. అధికారంలోకి రావాలన్న కాంక్షతో కాంగ్రెస్‌తో ఒకసారి, బీజేపీతో ఒకసారి పొత్తుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పొలిటికల్‌గా రోజురోజుకు దిగజారిపోతున్నారని అన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీలో మంత్రులు ఏకి పారేశారు. ఆర్టీసీపై వారు చేసిన నిర్వాకాన్ని ఎండగట్టారు. తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఫ్రీ బస్సు జర్నీ ఇవ్వటం వల్ల.. ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రస్తావించారు.. ఈ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు తీవ్రంగా స్పందించారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలో చేస్తున్న వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామని.. తాము ఏం చెబితే అది వినాలనే భ్రమలో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు విమర్శలు చేశారు. గవర్నర్ ప్రసంగంపై దన్యవాద తీర్మానంలో భాగంగా బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ఇప్పటి వరకు 15 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. 535 కోట్ల విలువ గల బస్ ఫెయిర్స్‌ని ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకి 15000 ఇవ్వాలని హరీష్ రావు అంటున్నారని.. మరి మీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని పొన్నం ప్రశ్నించారు. సభని తప్పుదోవ పట్టించే విధంగా 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారని.. అసలు అటో డ్రైవర్లను ఆత్మహత్య చేసుకునేలా మీరే ప్రేరేపిస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. బస్సులు ప్రయాణికుల దగ్గరకు వెళ్లడం లేదని.. ప్రయాణికులే బస్సుల దగ్గరకు ఆటోల ద్వారా వస్తున్నారన్నారు. అక్క చెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే మీకు ఎందుకు ఈర్ష్య అని ప్రశ్నించారు. 'వాళ్ళకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించవద్దా? మీరు వ్యతిరేకిస్తున్నారా? గతంలో మీరు ఎపుడైనా ఆటోల్లో ప్రయాణం చేశారా?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఆటో డ్రైవర్లను పట్టించు కోవడం లేదన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లలో ఆర్టీసీ కార్మికులను, సిబ్బందిని ఆగం చేశారని ధ్వజమెత్తారు.. ఆటో డ్రైవర్లను బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులు తెలంగాణ బిడ్డలని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ అన్యాయం చేయదన్నారు. ధైర్యం ఉంటే మహిళలకు ఫ్రీ జర్నీ వద్దా..లేదా అన్నది బీఆర్ఎస్ నేతలు చెప్పాలని మంత్రి పొన్నం సవాల్ విసిరారు. 21 మంది ఆత్మహత్య చేసుకున్నారని.. బీఆర్ఎస్ నేతలు సభను తప్పుదోవపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బెంజ్ కార్ల తిరిగినోళ్లు..ఇవాళ ఆటోలో వస్తూ అవమానిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎప్పుడైనా ఆటోడ్రైవర్లను ఆదుకుందా అని ప్రశ్నించారు. పేద మహిళలు ప్రయాణించేది ఆర్టీసీ బస్సుల్లోనే అని.. అలాంటి పేద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం ప్రయాణం కల్పిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు ఏడుస్తున్నారని ప్రశ్నించారామె. మహిళలకు ఫ్రీ బస్సు ఉండాలా.. వద్దా అనే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్లారిటీ ఇవ్వాలని.. పేద మహిళలకు ఎందుకు ఫ్రీ బస్సు జర్నీ వద్దని ఎందుకు అంటున్నారో చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి.. ప్రయాణికులపై భారం వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రైతు బంధు పేరుతో ధనవంతులకు డబ్బులు వేసిన చరిత్ర మీదని.. పేద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. పేదలకు ఉచిత ప్రయాణం వద్దని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో డిమాండ్ చేయటం ఏంటని మంత్రి సీతక్క నిలదీశారు. ఇకపోతే ఎమ్మెల్సీ కవిత,మాజీ మంత్రి జగదీష్ రెడ్డి యాదాద్రిని అడ్డాగా మార్చుకుని..దోచుకున్నారని ధ్వజమెత్తారు ప్రభుత్వ విప్ బీర్ల ఐర్లయ్య. అభివృద్ధి పేరుతో 50 శాతం నిధులు మళ్లించుకున్నారని ఆరోపించారు. యాదాద్రి అభివృద్ధి పేరుతో 500 మందిని రోడ్డున పడేశారు.. అందులో 15 కుటుంబాలు చనిపోయాయని చెప్పారు. వేల కోట్లతో యాదాద్రిని నిర్మించి.. కనీస సౌలతులు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్ల గురించి బీఆర్ఎస్ కు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలంటున్న బీఆర్ఎస్ నేతలు వాళ్ల హయాంలో యాదాద్రిపైకి ఆటోలను అనుమతివ్వ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతిచ్చామని చెప్పారు. కనీస వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

## రామయ్య పల్లి గ్రామం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం




పెద్దపల్లి: రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ )... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రామయ్య పల్లి గ్రామంలో ఉన్నత అధికారుల అదేశాల మేరకు మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు , ఎస్ఐ రవి ప్రసాద్ ఆధ్వర్యంలో రామగుండం కమీషనరేట్ పోలీస్ కళాబృందం వారు కళాప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో సాంఘీక దురాచారాలు, సైబర్ నేరాలు,షీ టీమ్స్ ఉపయోగం, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, డయాల్ 100, హత్యలు, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, షీ టీమ్స్, అభయ యాప్, వివిధ చట్టాల గురించి ఇతర రుగ్మతలపట్ల గ్రామీణ ప్రజలను చైతన్యం చేస్తూ ఆట,పాటల ద్వారా నాటికల ద్వారా అవగాహన కల్పించడమైనది. అంతేకాకుండా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి తెలిపినట్లయితే వెంటనే పరిష్కారం చేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో ఎస్ఐ రవి ప్రసాద్ , ప్రజాప్రతినిధులు, పోలీస్ కానిస్టేబుల్లు మరియు గ్రామప్రజలు మంది హాజరైనారు.

## చిత్త శుద్ధితో పని చేస్తే తగిన గుర్తింపు

( జనవాహిణి దేస్క్)డి జే ఎఫ్ జాతీయ పురస్కారం అందుకున్న దార మధు.హైదరాబాద్ లోని యూసుఫ్ గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ లో ఇటివల జరిగిన డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 4వ జాతీయ మహాసభ లో డి జె ఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి,జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ ముఖ్యఅతిధిలుగా హజరైనారు .సమావేశం అనంతరం డి జే ఎఫ్ లో చిత్తశుద్దితో సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర కార్యదరి పెద్దపల్లి జిల్లా,కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన దార మొండయ్య(మధు)ను అభినందించి మొమొంటోను అందజేయడం హర్షణీయం.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు,అధికారులు, మేధావులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజలుఅభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.



## ఐ ఎన్ టి యు సి ఆఫీస్ నందు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు సన్మానం :



పెద్దపల్లి రామగిరి (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపు మరియు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాట%శీ% సత్యం ఆధ్వర్యంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మరియు ఉపసర్పంచులకు వారి ఐదు సంవత్సరాల పదవి దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మన శ్రీపాద భవన్ ఐఎన్టీయూసీ ఆఫీస్ నందు సన్మానం చేసారుసర్పంచ్ లు 1)దేవునూరి రజిత-శ్రీనువాస్ గ సర్పంచ్ (రామయ్యపల్లె)2) రామగిరి లావణ్య-నాగరాజు ( ముస్త్యాలు)3) గంట పద్మ-వెంకటరమణ రెడ్డి (కల్వచర్ల) ఉప సర్పంచ్ లు1) మొగిలి నరేష్ -రామయ్యపల్లె2)తోట్ల మధునయ్య లద్నాపూర్3) వేము కనకయ్య (కల్వచర్ల) ?? ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మంథిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ , పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య ,మంథని నియోజకవర్గ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ , కొప్పుల గణపతి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు వనం రామచంద్రరావు ఎంపీటీసీ, నాగేపెల్లి ఎంపిటిసి తీగల స్వప్న సమ్మయ్య,కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, రామగిరి మండలం యూత్ అధ్యక్షుడు దాసరి శివ, బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం , ఎన్ ఎస్ యు ఐమండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్,జిల్లా నాయకులు ఎల్ల రామ్మూర్తి, సీనియర్ నాయకుడు కోరుకొప్పుల తులసిరామ్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ, నాగపల్లి మాజీ సర్పంచ్ బాబురావు, రత్నాపూర్ మాజీ సర్పంచ్ బోగే లింగయ్య,పాన్నూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల భూమయ్య, బేగంపేట్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్,రామగిరి మండలం ఉపాధ్యక్షురాలు జాగరి రజిత,సెంటేనరీ కాలనీ టౌన్ మహిళ అధ్యక్షురాలు ఉమాదేవి ఐ ఎన్ టి యు సి ఆర్ జే టు ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి,ఐ ఎన్ టి యు సి.నాయాలు ఉయ్యాల కుమారస్వామి, తాళ్లపల్లి నారాయణ కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, అన్ని విభాగాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థ) ప్రజా సంబంధాల విభాగము,

### - సమిష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: ఏ.పీ.ఏ జీ.ఎం



పెద్దపల్లి: రామగిరి: ( జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలని ఏ .పీ. ఏ. జీ.ఎం శ్రీ కే.వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్మెంటల్ సమావేశాలలో భాగంగా ఏ.ఎల్.పీ గని లో శుక్ర వారము నిర్వహించిన సమావేశానికి ఏ .పీ. ఏ జీ.ఎం శ్రీ కే .వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ సింగరేణి లో ఉన్న భూగర్భ గనులలో కంటే ఏ.ఎల్.పీ లో అత్యుత్తమ టెక్నాలజీ గల యంత్రాలు ఉన్నాయని,నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరము భద్రతతో విధులు నిర్వహిస్తూ,వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీ.పీ.టీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను గనిలో ఉన్న అన్ని బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో ఏ.ఐ. టి.యు.సి బ్రాంచ్ సెక్రెటరీ ఎం. ఆర్. సి రెడ్డి, ఐ .ఎన్. టి. యు .సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి , ఏరియా ఇంజనీర్ సీతారామం, ఎస్. ఓ .టు జి .ఎం డి. బైద్య, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర రావు,డీజీఎం ఐ. ఈ.డి కె. చంద్రశేఖర్, డి. వై.పీ.ఎం కే. మారుతి,ఎస్. ఓ .ఎం లు కే.జనార్ధన్,తిరుపతి, పిట్ సెక్రటరీ లు గంగాధర్ , కొమురయ్య లతోపాటు ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు..

### - నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9. జనవాహిణి న్యూస్. శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చేస్తున్న విస్తృత ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అన్నపూర్ణ భవనం ప్రక్కన గల సీసీ కంట్రోల్ రూమ్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మరియు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి,దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజుతో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పి కె.రఘువీర్‌రెడ్డి ఐపీఎస్ గారు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రధానంగా క్యూలైన్లు,త్రాగునీటి సదుపాయం,ట్రాఫిక్,వాహనాల పార్కింగ్,పాతాళగంగ,లింగాలగట్టు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఉంచి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని,దోర్నాల నుంచి ట్రాఫిక్ అంతరాయం లేకుండా మార్గమధ్యంలో కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సిస్టమును డెవలప్ చేసుకోవాలన్నారు. శ్రీశైలం ముఖద్వారం సాక్షిగణపతి ప్రదేశాలలో వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలని దేవస్థానం,అటవీశాఖ అధికారులకు సూచించారు. సాక్షిగణపతి ప్రదేశంలో రోడ్డుకిరువైపులా తాత్కలికంగా గ్రావెల్ వేసి విస్తరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. భారీ వాహనాలను అటవీమార్గంలో అనుమతించకుండా డైవర్ట్ చేసే విధంగా ప్రకాశం,నాగర్ కర్నూలు,కర్నూలు జిల్లాలలో విస్తృత ప్రచారం చేయాలని ట్రాన్స్‌ఫోర్ట్,సంబంధిత ట్రాఫిక్ డిస్పీలను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఏర్పాటు చేసిన 75 సీసీ కెమెరాలతో పాటు అదనంగా అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలతో కవరేజ్ చేయడంతో పాటు డ్రోన్ కెమెరాలతో కూడా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పార్కింగ్ ప్రదేశాలలో దాదాపు 5వేల వాహనాలను నిలుపుదల చేసేందుకు అవకాశం ఉందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి తాను,కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ యంత్రాంగానికి అన్నిశాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు. పాగాలంకరణ ముగిసిన వెంటనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రవాణా సౌకర్యం కల్పిస్తామని అదిశగా ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో టోల్‌గేట్, వలయ రహదారి (రింగురోడ్డు) యజ్ఞవాటిక పార్కింగు ప్రదేశం,మల్లమ్మ కన్నీరు ప్రాంతం. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రక్కన గల పార్కింగు ప్రదేశం,ఆర్టీసీ బస్టాండు ప్రాంతం మొదలైన ప్రదేశాలను పరిశీలించారు. అన్ని పార్కింగు ప్రదేశాలలో కూడా అవసరమైన సదుపాయాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా,డి.ఆర్.ఓ పద్మజ,ఆత్మకూరు ఆర్‌డిఓ మిరియాల దాసు,అన్నిశాఖల జిల్లా అధికారులు,మార్కాపురం,దోర్నాల,తెలంగాణా,కర్ణాటక ప్రాంతాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చాబోలు లో బీజేపీ లో చేరిన మైనార్టీలు

### - మోదీ హయాంలో దేశంలో అభివృద్ధి చెందుతుంది.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9. జనవాహిణి న్యూస్. దేశంలో అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో జరుగుతుందని చాబోలు మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు అధ్వర్యంలో చాబోలు గ్రామంలో మైనార్టీ మహిళా నాయకురాలు హసీనా సమక్షంలో మైనార్టీలు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పదంలో తీసుకొని పోతున్నారని అన్నారు. మైనార్టీలు బీజేపీ కి వ్యతిరేకం కాదన్నారు. ప్రజలకు కావల్సింది అభివృద్ధి మాత్రమే అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఎన్నో పథకాలు అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. కరోనా విపత్తులో వ్యాక్సిన్ ఇచ్చి ఎందరో ప్రాణాలు కాపాడారు అన్నారు. పేదలు కడుపునిండా తినడానికి ఉచిత బియ్యం ఇస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ రోజునుంచి బీజేపీ చేస్తున్న పథకాలు ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. మైనార్టీ మహిళా మొదటి రోజు నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమం ను ప్రారంభించి మైనార్టీలను పార్టీలో చేర్పించడం శుభసూచకంగా భావిస్తున్నారు.

# ఉచిత కంటి పరీక్షల నిర్వహణ

పెద్దపల్లి రామగిరి (జన వాహని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) బీబీబీ... .కల్వచర్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శరత్ మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వారి అధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 120 మంది గ్రామస్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి , గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి...సురక్షితంగా గమ్యం చేరండి...

**- సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.**

**- ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించడం ప్రమాదకరం.**

**- హెల్మెట్ ధరించండి...ప్రాణాలు కాపాడుకోండి.**

**- అతివేగం అత్యంత ప్రమాదకరం**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9. జనవాహిణి న్యూస్. నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారు మరియు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల టౌన్ డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనల గురించి మరియు నిబంధనలు పాటించకపోవడం వలన కలిగే నష్టాలను డ్రైవర్లకు వివరించడం జరిగింది. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించరాదని, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ మొదలగునవి కలిగి ఉండాలని,మోటర్ సైకిల్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ వాహనాలకు ఇన్సూరెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్,డ్రైవింగ్ లైసెన్స్ మొదలగు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రమాదాలు అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం జరుగుతున్నాయని, మోటార్ సైకిల్ పై అతివేగంగా ప్రయాణించరాదని తద్వారా మీకు ప్రమాదం జరగడమే కాకుండా ఎదుటివారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కావున వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేయడమైనది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్,రెడ్ క్రాస్ నుండి దస్తగిరి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అతివేగంతో ప్రయాణించరాదని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ ప్రాణనష్టం జరుగుతుందని,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని లేనిచో ఫైన్ వేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలని మరి విశేషంగా తమ వృత్తిని ప్రేమించాలని,ప్రమాదాలు సంభవించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలను సురక్షితంగా గమ్యం చేర్చాలని తెలియజేశారు. నంద్యాల జిల్లా పోలీస్ వారు మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారు ఎన్నో మార్లు విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలోనూ,స్కూల్లోనూ, ప్రజలకు మరియు ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, అతివేగంగా వెళ్ళరాదని,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డుకు ఎడమవైపున మాత్రమే ప్రయాణించాలని ఇలా ట్రాఫిక్ నిబంధనల గురించి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొంతమంది నిర్లక్ష్యం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని,మీరు చేసే చిన్న తప్పిదం వలన మీకు మాత్రమే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదం సంభవించడం వలన ప్రాణ నష్టం జరుగుతుందని కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు నంద్యాల టౌన్ డిఎస్పి గారితో పాటు నంద్యాల పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ గారు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్, రెడ్ క్రాస్ సంస్థ నుండి దస్తగిరి గారు, నంద్యాల టౌన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ లు వారి సిబ్బంది, కొందరు డ్రైవింగ్ స్కూల్ యజమానులు ఆటో డ్రైవర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ కేదార్నాథ్ దేవాలయానికి లక్ష 116 విరాళం.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9 జనవాహిణి న్యూస్.

నంద్యాల మండలం రైతునగర్లో నిర్మాణం చేపడుతున్న శ్రీ గౌరీ కేదార్నాథ్ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయంగా నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు లక్ష 116 రూపాయలు నగదును విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ హిమాలయ పర్వతాల్లో ఉన్న కేదార్నాథ్ గుడిని సందర్శించాలంటే ఖర్చుతో కూడుకున్న పని అన్నారు. శివయ్య అనుగ్రహం ఉన్నవారికి ఆ స్వామివారే మనవద్దకు వస్తారని పెద్దలు చెప్పిన మాటలు అక్షరసత్యాలుగా నిలుస్తాయి అన్నందుకు ఈ గుడి నిర్మాణమే నిదర్శనం అన్నారు. రైతునగర్లో గుడి నిర్మాణం చేస్తున్నారని తెలుసుకొని తన వంతు సహాయం అందించానని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని అన్నారు. మనిషి ప్రశాంత జీవితానికి దేవాలయాలు ప్రతిరూపాలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజలకు ఎన్ని కష్టాలు ఉన్నా దేవాలయంలో ఉన్న దేవుడిని సందర్శిస్తే ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. దేవుడి చల్లని చూపు, నంద్యాల ప్రజల ఆశీర్వాదాల తో వ్యాపారంలో అభివృద్ధి చెంది ఇంతవాడిని అయ్యానని అన్నారు. నంద్యాల ప్రజలకు, దేవుడికి ఏమిచేసినా రుణం తీర్చుకోలేనిది అని పేర్కొన్నారు. దైవంలా, లక్ష్మి దేవి లా పూజించే గోమాతలు ఇబ్బందులు పడకుండా గోశాల కు లక్షరూపాయలు, టెక్కే సమీపంలోని భరత మాత ఆలయం కు లక్ష రూపాయలు విరాళం అందించారు. 20 ఏళ్ల క్రితం సామాన్య వ్యక్తి గుండాల మధుసూధన్ రావు (అభిరుచి మధు) వ్యాపార నిమిత్తం నంద్యాలలో స్థిరపడ్డారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చిన్న హెూటల్ స్థాపించారు. హెూటల్ కు రుచులకు తగ్గట్టు పేరు వుండాలని అభిరుచి హెూటల్ గా నామకరణం చేశారు. టిఫిన్ రుచిగా వుండడంతో హెూటల్ రోజు,రోజుకు అభివృద్ధి చెందింది. అధిక సంఖ్యలో రోగుల బంధువులు రావడం, చాలి, చాలని డబ్బులతో వస్తున్న వారిని చూసి చలించిపోయారు. ఇచ్చిన డబ్బుతో వారికి ఎదీ కావాలన్నా ఇచ్చి పంపించారు. మనసు చలించింది డబ్బు సంపాదించాలి తన కోసం కాదు, పేదలకు సహాయం చేయాలని అనుకున్నారు. కుటుంబ పరంగా పొలాలు,అభిరుచి హెూటల్ ఆయన సేవకు అండగా నిలిచి దైర్యన్ని నింపాయి. దైర్యం వెనుతిరిగి చూడకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడుగుపెట్టి సక్సెస్ అయ్యారు. రాష్ట్రంలో పలు చోట్ల విద్యాలయాలు,కళాశాలలు స్థాపించారు. డబ్బు ఎంత సంపాదించినా ధైర్యాన్ని ఇచ్చిన హెూటల్ ను నేటికీ ఆ అనుబంధాన్ని విడిచిపెట్టలేదు. చివరకు ఇంటి పేరుగా అభిరుచి మధు గా మారిపోయింది. నేటికీ మధుసూధన్ రావు అంటే ఎవరూ గుర్తుపట్టరు. అభిరుచి మధు అంటేనే గుర్తుపట్టి స్థితి హెూటల్ కల్పించింది. వ్యాపారపరంగా సమాజంలో మంచి పేరు రావడంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఊహించని విధంగా నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ స్థాయికి ఎదిగారు. పేదల కోసం మనసున్న మారాజులా సేవలు కొనసాగిస్తున్న ఆయనకు మనము ఏమీ ఇవ్వాల్సిన పనిలేదు ఆశీర్వాదాలు వద్దు,మంచి మనసుతో మీ అమూల్యమైన ఓటును ఒక్కసారి వేద్దాం ఎందరికో ఇన్నేళ్ళు వేశాం ఒకసారి ఆలోచిద్దాం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పది కోట్ల స్పెషల్ గ్రాంట్ నిధులు

**- అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలతో సమీక్షా సమావేశం ఎమ్మెల్యే పాయం..**

**- నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పది కోట్ల స్పెషల్ గ్రాంట్ నిధుల మంజూరు సీఎం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి పినపాక నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పది కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు అయినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి అభివృద్ధికి పది కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంట్ నిధులను వెంటనే మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామలలో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం, కల్వర్టుల నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించామని. ఈ సమావేశంలో అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. అడిగిన వెంటనే స్పెషల్ గ్రాంట్ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా మహికిషోర్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలు

**- చైర్మన్, ఫౌండర్ సోమవరపు మహేశ్వరమ్మ.**





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి. జనవాహిణి న్యూస్. మహికిషోర్ ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మహేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ఇరవై సంవత్సరాల క్రింతం స్థాపించబడిన ఒక స్వచ్ఛందసంస్థ అని, ట్రస్ట్ ముఖ్య ఉద్దేశము వివరిస్తూ అక్షర, అసర, ఆదరన అనే మూడు ఎజెండాలతో స్థాపించబడిన సంస్థ అన్నారు. అక్షరము తో విజ్ఞానము, ఉన్నత చదువులు. ఆసర తో నిరుపేదలైన, నిరుద్యోగులైన అన్ని వర్గాల పేదలకు వారి వారి వృత్తుల్లో జీవనోపాధి కల్పనకై శిక్షణ ఇస్తూ మరియు వారి అభివృద్ధి తోడ్పాటు. ఆదరణ నిరుపేదలైన ఒంటరి మహిళలు, వృద్ధులకు, నిస్సహాయులకు భగవంతుని ఆశీస్సులతో మహికిషోర్ ఫౌండేషన్ అక్కున చేర్చుకుని, సాయి సదన్ ఓల్డ్ ఏజ్ హెూమ్ స్థాపించి నిస్వార్ధంగా ఈనాటి వరకు సేవ చేస్తున్నందుకు, అను నిత్యం ఉపాధ్యాయులైన నా తల్లిదండ్రులకు ముఖ్యంగా నాకు తోడునీడగా ఉన్న నా భర్త కిషోర్ గారి సహకారంతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈలాంటి మంచి కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ కుటుంబ సభ్యులు మందకంటి తిమ్మప్ప, మంజుల, ఓం శ్రీఆదిత్య, మహి కిషోర్ ఫౌండేషన్ ట్రస్టీ వైష్ణవ్ కిషోర్, వైభవ్, దండు వీరన్న, 27వ వార్డ్ సచివాలయం కన్వీనర్ భాష, ప్రహ్లాద్, కృపాకరం, భాష, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనవాహిణి దినపత్రిక వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9. జనవాహిణి న్యూస్.

జనవాహిణి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను నంద్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పరదేశి సుబ్బయ్య, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు మరియు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ఆధ్వర్యంలో జనవాహిణి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ఎంపీ వి.రమణయ్య, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనవాహిణి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**నంద్యాల మార్కెట్ కమిటీ మెంబర్ ఎల్.ప్రసాద్ ఆధ్వర్యంలో.**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9. జనవాహిణి న్యూస్.

జనవాహిణి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను నంద్యాల జిల్లా స్టాప్ రిపోర్టర్ పరదేశి సుబ్బయ్య, నంద్యాల మార్కెట్ కమిటీ మెంబర్ ఎల్.ప్రసాద్, దిలీప్, ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జనవాహిణి దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నిజాలను నిర్భయంగా వ్రాసి, అలాగే ప్రజలకు, ప్రభుత్వానికి ఉపయోగపడాలని వారు కోరడం జరిగింది.

## ఆ ఊరి పేరును శ్రీరామ్ నగర్ బస్తిగా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి

అశ్వాపురం మండలంలోని మిట్ట గూడెం గ్రామంలో గల పిచ్చుకల తండాను ది. 22.1.2024 అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పిచ్చుకల తండా గ్రామస్తులు తమ ఊరి పేరును శ్రీరామ్ నగర్ బస్తిగా మార్చడం జరిగింది. ఆ ఊరిలో గల రామ మందిరం నందు భారీ కాషాయ జెండాను ఎగరవేయడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అఖండ హిందూ సేవా సంస్థ బజరంగ దళ్ వారు తెలుసుకొని ఆ గుడి నిర్వహణకులను కలుసుకోవడం జరిగిందిఆ ఊరి గ్రామ పెద్దలతో మాట్లాడుతూ హైందవత్వాన్ని కాపాడుతున్నందుకు అభినందనలు తెలియజేయడం జరిగిందిఆ ఊరిలో రామాలయాన్ని కట్టడానికి పునాది వేసిన రామాలయ వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త బానోత్ రాములుని పూలమాలతో శాలువాతో సత్కరించడం జరిగింది.బజరంగ దళ్ నాయకులు వెలిశెట్టి పిచ్చయ్య నాయుడుని పూలమాల శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అఖండ హిందూ సేవా సంస్థ వ్యవస్థాపకులు నరేష్ .లింగంపల్లి రమేష్ . బానోత్ జగ్గారావు. వెలిశెట్టి రామారావు. వాకుడోత్ ప్రవీణ్. బానోత్ అజయ్. వాకుడోత్ సంతోష్. బోడ వీరు. సురేష్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## పగిడేరు ఎంపిటీసి మృతి

**- శ్రీమతి కుంజా కృష్ణకుమారి మృతి పట్ల ఎంపీటీసీల ఫోరం సంతాపం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజనవహిణి ప్రతినిధి




మణుగూరు మండలం పగిడేరు ఎంపిటిసి శ్రీమతి కుంజా కృష్ణ కుమారి అనారోగ్యంతో అకాల మరణం చెందడం పట్ల ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు పగిడేరు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుంది అని గుడిపూడి. కోటేశ్వరరావు తెలిపారు, అధికారులు, ప్రజాప్రతినిధులు రేపు ఉదయం 9 గంటల వరకు పగిడేరుగ్రామం చేరుకోగలరని కోరుకుంటున్నాను.

## గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ టెండర్ల ఆహ్వానం

**- మణుగూరు ఏరియాలో ఎల్పి గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

డిజిఎం (పర్సనల్) శ్రీ ఎస్ రమేశ్ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లోని పీవీ కాలనీ నందు ఎల్పి గ్యాస్ (%నూజూ ఢ దీూజూ%) సిలిండర్లను వినియోగదారులకు డోర్ డెలివరీ చెయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి టెండర్లను ఆహ్వానించారు.

**టెండర్ దరఖాస్తులకు అర్హులు:**

ఓసి ప్రభావిత నివాసులు, భూ నిర్వాసితులు, సింగరేణి మాజీ ఉద్యోగులు, సింగరేణి మాజీ ఉద్యోగుల పిల్లలు మొదలగు వారు అర్హులు, పూర్తి వివరాల కొరకు %షషష.ఎఎశ్రీఎఅఅవం.ఎశీఎ% వెబ్ సైట్ లో టెండర్ నోటీసి నందు పొందుపర్చడమైనది. టెండర్లకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ ఈ నెల 22.02.2024 మధ్యాహ్నం 12.00 వరకు దరఖాస్తులు స్వీకరించబడును. కావున దరఖాస్తుదారులు తగిన ధృవీకరణ పత్రాలు మరియు ఆధారాలతో దరఖాస్తు చేసుకొనగలరు. వివరాలకు మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని పర్చేస్ విభాగం నందు సంప్రదించవలసినదిగా అధికార ప్రతినిధి డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్ తెలిపారు.

# దొంగే... దొంగ... దొంగ... అన్నట్లుంది బిఆర్ఎస్ నాయకుల మాటలు..

**- తాత మధు నువ్వు కాదు సవాల్ విసిరేది మేమే సవాల్ విసిరుతున్నాం.**

**- ప్లేస్ నువ్వు చెప్పిన సరే. మమ్మల్ని చెప్పమన్నా సరే.**

**- జీళ్లచెరువు దేవాలయ భూముల్లో అనుమతుల మేరకే మట్టి తవ్వకాలు జరిగాయా లేక మీ ఇష్టానుసారం జరిగాయా...**

**- గోరంత డబ్బును కట్టి కొండంత ఆదాయాన్ని పొందిన నాయకులను వెనకేసుకొస్తున్నరు.**



ఖమ్మం జిల్లా జనవహిణి ప్రతినిధి కూసుమంచి నిన్న తాత మధు వ్యాఖ్యలపై కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. గత ఐదు సంవత్సరాల్లో మీరు పెట్టిన వందలాది కేసులను బహిరంగంగా చర్చించటానికి తమ సిద్దంగా ఉన్నాము మీరు సిద్ధమా. పార్టీ కార్యకర్తలకు కష్టం వచ్చిన రోజు ఏనాడూ స్పందించని ఈ నాయకులు అక్రమాలకు పాల్పడిన వారిని కాపాడడం కోసం ప్రయత్నించడం దయచేసి ప్రజలు గమనించాలి. జీళ్ళచెరువు దేవాలయ భూముల్లో జరిగిన అక్రమ మట్టి తవ్వకాలపై బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అక్రమాలకు పాల్పడిన వారిని వెనకేసుకొస్తున్నారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పైన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పైన విమర్శలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దేవాదాయ శాఖ రెవెన్యూ మైనింగ్ మూడు శాఖల అధికారులు విచారణ జరిపిన తర్వాతనే. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ పోలీసు కేసు నమోదు చేశారు. గురువారం ఎమ్మెల్సీ తాత మధు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పార్టీపై నా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ విషయంపై విచారణకు తమ సిద్ధమని సవాల్ విసిరారు.

# ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తీరుతాం

**- పినపాక నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ఎంపీ బలరాం నాయక్...**

**- 10ఏళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసిఆర్ ప్రభుత్వం...**

**- మహబూబాబాద్ ఎంపిగా పోటీకి సిద్ధం మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్...**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని మాజీ కేంద్ర మంత్రి, మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పినపాక నియోజకవర్గ మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన లో రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన ఏ వాగ్దానాలను అమలు చేయలేదన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి ఉన్నప్పుడే జాతీయ రహదారుల కోసం నిధులను మంజూరు చేశామని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు ఇచ్చిన 6 గ్యారెంటిలు అమలులో భాగంగానే మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ లను అమలు చేశామని చెప్పారు.కెసిఆర్ తెలంగాణ ను అప్పుల కుప్పగా మార్చారని. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 5వ తేది లోపు వేతనాలను అందిస్తామని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం హయాంలో అధాని అంబానీ వంటి బడా కాంట్రా క్టర్లకు పనులు అప్పగించారని ఆరోపించారు. ఆ నాడు ఎంపిగా కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రీయ విద్యాలయాలు, మోడల్ స్కూల్, ట్రైన్ సౌకర్యం, హైవే నేషనల్ రోడ్స్,ఆసుపత్రి వంటి వాటిని ముందు చూపుతో అభివృద్ధి చేశానని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ ద్వారా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్ర బిజెపి ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు,రేట్లు విపరీతంగా పెరిగి పోయాయని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను వంద శాతం పరిష్కరిస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ - 10ఏళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసిఆర్ ప్రభుత్వం(ఎంపి) టికెట్ తనకు కేటాయించేందుకు సిఎం సుముఖంగా ఉన్నారని త్వరలో ప్రకటిస్తారని తెలిపారు.

# హైపవర్ కమిటీ వేతనాలివ్వండి

**- సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి.**

**- హైదరాబాద్ ప్రజా పవన్ లో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన ఐఎఫ్టియు నాయకులు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాద్ ప్రజా భవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు తెలంగాణకు వెన్నెముక సింగరేణి సంస్థ ఎర్రని రక్తాన్ని తెల్లని చెమటగా మార్చి నల్లని బొగ్గును వెలికి తీసి జగతికి తెల్లని వెలుగునిస్తున్న 38 వేలమంది పర్మినెంట్ కార్మికులతో పాటు వివిధ గనులు డిపార్ట్మెంట్లలో మరియు ఓబి వర్కర్లుగా సుమారు 30 వేలమందికి పైగా పొరుగు సేవలు మరియు కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు గొర్రె తోక బెత్తెడన్నట్లుగా చాలి చాలని వేతనాలతో వీరు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటుతున్న సమయం పిల్లల చదువులు, ఇంటికిరాయి, వైద్యం ఇలా తమకు వచ్చే జీతాని కన్నా తప్పనిసరిగా అయ్యే ఖర్చులు ఎక్కువ ఈ విషయం మీకు తెలియనిది కాదు. తెలంగాణ సాధనలో కూడా వీరి పాత్ర మరువలేనిది తెలంగాణ వస్తే మాకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని కూడా నమ్మారు కానీ వారికి ఎలాంటి లబ్ధి చేకూరక పోవడం తో ఓటుతో మా వ్యతిరేకత తెలియజేశారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనైన వీరికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

డిమాండ్స్ :- 1) హై పవర్ కమిటీ వేతనాలు , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో అని ఏదో ఒకటి మాకు వేతన పెంపుకు చర్యలు చేపట్టాలి

2) అర్హులైన సింగరేణి కాంటాక్ట్ కార్మికులందరికీ సొంత ఇంటి పథకానికి భూమితో పాటు నిధులు మంజూరు చేయాలి 3) విద్య, వైద్యం, సోషల్ సెక్యూరిటీ కై భీమా పథకాలు అమలు చేయాలి 4) సింగరేణి లాభాలలో వాటా ప్రకటించి అమలు చేయాలి 5) సింగరేణి లో ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి 6) విధి నిర్వహణలో కాంటాక్ట్ కార్మికులు గాయాలు పాలైతే వారు కోలుకునే వరకు వేతనం చెల్లించాలి

7) బెల్ట్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులను, భారీ యంత్రాల ట్రాక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

8) ఓబి వర్కర్లకు సెంట్రల్ జిఓ ప్రకారం వేతనాలు చెల్లించాలి

9) సింగరేణి కాంటాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి.

# డిపిఆర్వో వెంకటేశ్వర్లు బదిలీని నిలిపి వేయాలి



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) కృష్ణ ఫిబ్రవరి 09

టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రవినాయక్ కు వినతి పత్రం డిపిఆర్వో వెంకటేశ్వర్లు బదిలీని నిలిపి వేయాలని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా %షుయట% రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్,టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ మాట్లాడుతు ఉమ్మడి జిల్లాలోనే వెంకటేశ్వర్లు డిపిఆర్వో గా అనేక సంవత్సరాలనుండి పని చేసిన అనుభవం ఉందని జిల్లా అధికారులకు,ప్రజాప్రతినిధులకు,ప్రజలకు, జర్నలిస్ట్ లకు అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. ఉత్తమ అధికారిగా కూడా అవార్డు తీసుకొని మంచి గుర్తింపు పొందారని అన్నారు.జిల్లాలో నే విధులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ప్రభుత్వం చేసిన బదిలీని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సి.ఆనంద్,సుకుమార్,ఖాజా మైనోద్దీన్ , జాతీయ కమిటీ సభ్యులు మోయిజ్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి పులిజ్వాల రవికాంత్, ప్రచార కార్యదర్శి రాంమోహన్,జిల్లా నాయకులు జంఘం దిలీప్ కుమార్, నరసింహ( లెనిన్ ) తదితరులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు.

# కీర్తిశేషులు పీవీ నరసింహారావు కు భారతరత్న అవార్డు పురస్కారం



పటాన్చెరు ఫిబ్రవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్):

బీజిన్నారం మండల కేంద్ర పరిధిలో బీజేపి నాయకులు నరేంద్ర మోడీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి భారతరత్న అవార్డు రావడం తో సంతోషంగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులు అర్పించి మన తెలంగాణ కు అరుదైన గౌరవం దక్కిందని బిజెపి నాయకులు కొత్త కాపు జగన్ రెడ్డి అన్నారు కీర్తిశేషులు పీవీ నరసింహారావుకు ప్రధాని నరేంద్ర మోడీ భారతరత్న అవార్డు అందజేస్తున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అశోక్ సాయి మహేష్ పద్మారావు పెంటేష్ సంతోష్ వెళ్లేష్ యాదవ్ జిన్నారం అశోక్ పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యానికి రక్ష..



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 9. జనవాహిణి న్యూస్. స్థానిక నంద్యాల పట్టణంలోని మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు ఎన్.డిడి ప్రోగ్రాం (జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం) జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుంది. ఎక్కువగా అలసిపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటి వాటితో పాటు బరువు కోల్పోతారు. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల బారిన పడకుండా రక్షించుకోవచ్చున్నారు. 19 ఏళ్ల లోపు వయస్సుగల వారందరికీ ఒకేసారి మాత్రలు మింగించడం ద్వారా ఈ పురుగులను వ్యాప్తిచేసే బాక్టీరియాను నిర్మూలించ వచ్చున్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆహారం తీసుకునే ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటి మంచి అలవాట్ల ద్వారా 95శాతం నోటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డివై డిఎంహెచ్ఓ

# భరోసా సచ్చంద సంస్థ నిరుపేద కుటుంబానికి భరోసా

**- సేవా భావం జన్మసార్ధకతను చేకూరుస్తుంది జనరల్ మేనేజర్-శ్రీ దుర్గం రాంచందర్**

**- భరోసా సచ్ఛంద సంస్థ సింగరేనీయులు 50,000/- వితరణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి మణుగూరు

భరోసా సచ్చంద సంస్థ వారు నిరుపేద కుటుంబానికి చెందిన కుండలా వెంకటేశ్వర్లు, సుధారాణి దంపతుల కుమారుడు షణ్ముక్ (8 సం) కు తలసీమియా వ్యాధితో బాధపడుతున్న తీరును వివరిస్తూ పిల్లాడి వైద్యానికి 14 లక్షల ఖర్చు అవుతుంది. ముందుగా ప్రయాణాఖర్చులకు, మెడిసన్ కొరకు తక్షణ సహాయము కావాలని చేసిన అభ్యర్ధనకు స్పందించి భరోసా సచ్చంద సంస్థ వారు సింగరేనీయులు పురజనుల వితరణతో సేకరించిన 50,000/- ను గురువారం నాడు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ చేతుల మీదుగా బాలుడి తల్లి-తండ్రులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ దుర్గం రాంచందర్ మాట్లాడుతూ ప్రార్ధించే పేదాల కన్నా సాయపడే చేతులు మిన్న అన్నారు పెద్దలు కాబట్టి కేవలంమాటల వరకే పరిమితం కాకుండా ప్రతిఒక్కడు మానవీయ కోణంలో ఆలోచిస్తూ ఆపదలో ఉన్న సాటి వారికి ఎతోధికంగా సాయపడినప్పుడే మానవ జన్మకు సార్ధకత చేకూరుతుంది. భరోసా సచ్చంద సంస్థ గౌరవ అధ్యక్షులు లింగ బాబు, అధ్యక్షులు అమీన్ సారధ్యంలో కమిటీ భాద్యులు అందరు కలసి ఉచిత రక్త దాన శిబిరాలు, వరుద బాదితులకు సహాయ శిబిరాలు నిర్వహిస్తు, వికలాంగులకు, వృద్ధులకు, వితరణలు అందిస్తూ చేస్తున్న సామాజిక సేవలు అందరికీ స్పూర్తి దాయకం అంటూ అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య, ఏజిఎం(ఈ%డ%ఎం) ఎం నర్సీ రెడ్డి, ప్రాజెక్టు అధికారి టి లక్ష్మీపతి గౌడ్, ఏజిఎం(సివిల్) వెంకటేశ్వర్లు, డిజిఎం(పర్సనల్) యస్ రమేశ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబీరుద్దీన్, సర్వే ఆఫీసర్ నలీ, సంక్షేమ అధికారి మదర్ భరోసా కమిటీ సభ్యులు శ్రీయుతులు వరుణ్, భరత్, కుమార్, ఉపేందర్, దశరద్, వినయ్ తదితరులు పాల్గోన్నారు.

# నేలరాలిన ఎర్రమందారం

**- మల్లు స్వరాజ్యంగా పేరోందిన కుంజ కృష్ణ కుమారికి విప్లవ జోహార్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి మణుగూరు మండల ఎర్రమందారం నెలరాలింది ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు, మడమ తిప్పని పోరాటపటిమ గల నాయకురాలు మణుగూరు మల్లు స్వరాజ్యంగా పేరోందారు మండల ప్రజలు కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి పేద ప్రజలు ఆమెను మల్లు స్వరాజ్యంగా పిలుచుకునే కుంజా కృష్ణకుమారి శుక్రవారం మధ్యాహ్నం మరణ వార్త తెలియగానే పార్టీ శ్రేణులులకు దిగ్భ్రాంతి గురిచేసింది సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్ సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కొడిశాల రాములు తదితరులు ఎర్ర జెండా కపినారు పూల మాలతో విప్లవ జోహార్లు అర్పించారు కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి అంచలంచెలుగా సిపిఎం పార్టీ నాయకురాలుగా ఎదిగారు. నక్సల్స్ ఇతర రాజకీయ పార్టీలు ఆర్థికంగా మానసికంగా ఇబ్బందుల గురిచేసిన సిపిఎం పార్టీలోనే ఉద్యమాలు నిర్వహించారు నక్సల్స్ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసిన మొక్కవోని దీక్షతో సిపిఎం పార్టీని ముందు నడిపించారు. మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా సిపిఎం పార్టీ పినపాక డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలుగా పగిడేరు సర్పంచిగా, రెండుసార్లు ఎంపీటీసీగా ప్రజలకు అనేక రకాల సేవలు అందించారు.14 గ్రామ పంచాయతీలలో ఏ గ్రామంలో సమస్యలు ఉన్న ప్రజలు ఇబ్బందులతో బాధపడుతున్న పరిశీలించి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలలో అధికారులను సమస్య పరిష్కారం అయ్యేవరకు నిలదీసేది. సహచర సభ్యులతో పాటు అధికారులు కూడా ఆమె పోరాట పటిమను కొని ఆడేవారు ప్రజా ప్రతినిధి అంటే ఇలా ఉండాలని అధికారులు కొనే ఆడేవారు మండల సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కోడిశాల రాములు కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు సత్ర పల్లి సాంబశివరావు ఉపతల నరసింహారావు బొల్లం రాజు పగిడేరు శాఖ కార్యదర్శి పర్షిక పాపారావు శాంతినగర్ కార్యదర్శి తాళ్లపల్లి ఉప్పలయ్య గౌడ్ తోట పద్మా కొండ్రుగౌరి కంజా ప్రసాద్ ఊగెందర్ భూషణం తదితరులు జోహార్లు అర్పిచారు.

# స్థానికేతర్లకు ప్రాధాన్యత ఎందుకు?

**- ఉపాధి కల్పనలో స్థానికులకు మొండిచేయి చూపిస్తున్న సింగరేణి ఓబి యాజమాన్యాలు**

**- సింగరేణి అధికారుల ఆదేశాలను సైతం లెక్క చేయని ఓబి కంపెనీల యాజమాన్యాలు**

**- సింగరేణి సంస్థను నడుపుతున్నది యాజమాన్యమా ఓబీ కాపెనీలా?**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

ఉపాధి కల్పనలో స్థానికులకు మొండిచేయి చూపిస్తూ స్థానికేతర్లకు పెద్దపీట వేస్తూన్నారు. ఒకరు ఇద్దరికైనా ఉపాధి కల్పించమని ఏరియా అధికారులు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోని సింగరేణి ఓబి యాజమాన్యాలు, స్థానికులకు 80 శాతం ఉపాధి కల్పించాల్సిందేనని స్వయానా నాటి డైరెక్టర్ పా నేటి సింగరేణి ఎండి బలరాం ఆదేశాలను సైతం పక్కన పెట్టారంటే సింగరేణిలో ఓబీ కంపెనీలు ఎంతటి ప్రభావాన్ని చూపిస్తున్నాయో అర్ధం చేసుకోవాలి.

వివరాల్లోకి వెళితే మణుగూరు సింగరేణి ప్రైవేట్ ఓబీ కంపెనీలలో పని చేయడానికి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఈ ప్రాంత టీం లీడర్ సింగరేణి ఏరియా జిఎం స్వయానా సంతకం చేసి పనికి తీసుకోమని చెప్పినప్పటికీ, క్రింది స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. సింగరేణి భూ నిర్వాసిత నిరుద్యోగి చేసుకున్న దరఖాస్తు పైన సింగరేణి జిఎం సంతకం చేసి పంపినా కూడా ఆ సంతకానికి విలువ లేకుండా ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ స్థానిక నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా, దొడ్డిదారిలో స్థానికేతర్లను పనిలో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సింగరేణి ఏరియా హాస్పిటల్లో, ఎంపీటీసీ శిక్షణకై ఓబి కంపెనీలు ప్రతిరోజు పంపిస్తున్న మెడికల్, మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ శిక్షణకు వంద మందిలో ఒకరు ఇద్దరు స్థానికులు అది కూడా పెద్దపెద్ద నాయకులు, అధికారులు సిఫారసు చేస్తే మాత్రమే, ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్న వైనం మహాలక్ష్మి, దుర్గా ఓబి కంపెనీల చెక్ పోస్ట్ దగ్గర వాచ్ మెన్ లు నిరుద్యోగులను చివరికి కార్మిక సంఘాల నాయకులను కూడా సైట్ ఆఫీస్ లోపలికి రానివ్వకుండా అడ్డుకుంటున్న వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అసలు కంపెనీకి సంబంధించిన మేనేజర్ గాని, ఏజెంట్ గాని ఎప్పుడు కూడా కలిసే పరిస్థితి లేదు. ఏజెంటు పెట్టిన సంతకానికి కూడా విలువ లేకుండా రెండు నెలల నుంచి నిర్వాసితుడ్ని సింగరేణి అధికారులు తిప్పుతున్నారు, ఇంత దౌర్భాగ్య స్థితిలో ప్రైవేటు కంపెనీలు ఉన్నాయి. కార్మిక సంఘాల నాయకులు చెప్పినాగాని నిర్లక్ష్యం చేస్తున్న అహంకార ధోరణిలో ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం ఏకచత్రాధిపత్యాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోంది. సింగరేణి బొగ్గు గనుల ఏర్పాటుపై సర్వం కోల్పోయి అన్నమో రామచంద్రా అంటూ దీనంగా సింగరేణి వైపు చూస్తున్న స్థానికులు నిర్వాసితుల ఉపాధి కల్పన విషయమై “సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతతో” చర్యలు చేపట్టాలనీ స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించాలని స్థానికులకు 80% ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎండి బలరాం ఆదేశాలు అమలు చేయాలని అమలు చేయని స్థానిక యాజమాన్యాలపై, కాంట్రాక్టర్లపై స్థానిక యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆకలితో అలమట్టిస్తున్న నిరుద్యోగులు కోరుతున్నారు.

# కీర్తిశేషులు పీవీ నరసింహారావు కు భారతరత్న పురస్కారం



## -జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి

## ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

పటాన్చెరు ఫిబ్రవరి 9 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బీ

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జిన్నారం గ్రామ మాజీ ఎంపిటిసి అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు పీవీ నరసింహా రావుకు ప్రధాని నరేంద్ర మోడీ భారతరత్న అవార్డు ప్రధాన చేస్తున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆయన మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి రాజకీయ దురందుడు మాజీ ప్రధానామంత్రి తెలుగు నేల ముద్దుబిడ్డ ఉమ్మడి రాష్ట్రాల ముద్దుబిడ్డ దివంగత పివి నరసింహారావును దేశ అత్యున్నత పురస్కారం వరించింది పీవీకి భారతరత్న అవార్డు ప్రధానం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్ర రాష్ట్ర మంత్రిగా పలు సేవలు అందించిన మహానీయుడు మహాత్ముడు పివి నరసింహ రావు అని ఆయన అన్నారు ఆయన చేసిన సేవలు రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు మరువలేని వని ఆయన కొనియాడారు దేశంలో కూడా ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న అవార్డు ఎంపిక చేసి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది ఈ అవార్డు రావడం జిన్నారం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు ఇంకా ప్రజాస్వామ్యం నీ స్వార్థత లేని రాజకీయం ఉందని చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని ఆయన అన్నారు.

## నూతన సీఐ సుధీర్ కుమార్ ను సన్మానించిన కాంగ్రెస్ యూత్ నాయకులు



పటాన్చెరు ఫిబ్రవరి 9 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

బీసంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బదిలీ ద్వారా వచ్చిన నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ కుమార్ ను కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరబోయిన నరేష్. జిన్నారం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యనగండ్ల నరేందర్. ఈ కార్యక్రమంలో తోరి యాదగిరి మల్లేష్ యాదవ్ రోయపల్లి రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు

సిద్దిపేట: హుస్నాబాద్ (జనవాహిని ప్రతినిది టి.రాజేందర్)



సోషల్ మీడియా లో తప్పుడు పోస్టులు ...ప్రజల్లో ఆందోళన కల్గిస్తున్నారు...
జనాలను భయభ్రాంతులకు గురిచేస్తే ఉపేక్షించం...తప్పుడు ప్రచారం చేసిన ,పోస్టులు పెట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు...హుస్నాబాద్ లో ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నం జరగలేదు ...ప్రజలు పుకార్లు నమ్మొద్దు ...అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి ...తక్షణం స్పందిస్తాం ...ప్రజల భద్రతతే ద్యేయంగా పనిచేస్తాం ...హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్

## ఆర్థిక సంస్కరణల పితా మహుడు

### పీవీ కి భారత రత్న రావటం చాలా గర్వంగా ఉంది రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్




సిద్ధిపేట హుస్నాబాద్ (జనవాహిని ప్రతినిధి టి.రాజేందర్)

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కు భారత రత్న రావటం పట్లరాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీవీ జాతి మరువ లేని నేత అని, దేశ ఆర్థిక వ్యవస్థ కు పివి ఆయువుపట్టుగా నిలిచాడు అని అన్నారు. పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణ ల ఫలాలే ప్రస్తుతం దేశం అనుభవిస్తుంది అని అన్నారు. ఏఐ సిసి అధ్యక్షులుగా పీవీ ఉన్నపుడు, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుని గా పీవిని చాలా సార్లు కలిసిన అనుభవం ఉందని మంత్రి పొన్నం అన్నారు. పీవీ పుట్టిన గడ్డకు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని

# కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులను అభినందించిన జిల్లా కలెక్టర్




కామారెడ్డి ఫిబ్రవరి 09 జనవాహిణి కామారెడ్డి జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఏర్పాటు చేసినటువంటి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్,సలహాదారులు వెంకటరమణ, గోవర్ధన్,శ్రీధర్ గౌడ్ ల సేవలను గుర్తించి కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నలు అభినందించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 18 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా రక్తాన్ని అందజేస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని,నేటి ఉత్తమ రక్తదాత పురస్కారాలను పొందిన కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు అయిన జమీల్, వెంకటరమణ,గోవర్ధన్,శ్రీధర్ గౌడ్ లకు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్, శ్రీకాంత్ రెడ్డి లు అభినందనలు తెలియజేశారు.




# పరిశుభ్రతను పటిద్దాం! నులిపురుగులను నివారిద్దాం!

## - ఉమారాణి వైద్య అంగన్వాడీ టీచర్



కామారెడ్డి ఫిబ్రవరి 09 జనవాహిణి ప్రతి సంత్సరం ఆరు నెలల ఒకసారి నులుపురుగుల మందును అందిస్తున్నారు. జాతీయనులిపురుగుల నివారణ దినోత్సవం 2024 ఫిబ్రవరి10 జరుపుకుంటారు.జాతీయ నులిపురుగులనివారణ దినోత్సవం దేశంలోని ప్రతి బిడ్డ ను పురుగుల రహితంగామార్చ డానికి భారతప్రభుత్వంఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమమంత్రిత్వశాఖ చేపట్టిన కార్యక్రమం పెద్ద సంఖ్యలో పిల్లలకు చెరువయ్యే అతిపెద్ద ప్రజాఆరోగ్య కార్య క్రమాలలో ఇది ఒకటి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం భారత దేశంలో ఒకటి నుండి 14 సంవ త్సరాల మధ్య వయసు గల 241 మిలియన్ల మంది పిల్లలు పరాన్న జీవి పేగు పురుగుల ప్రమాదంలో ఉన్నారు.దీనిని సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మిన్తస్ (ఎస్.టి.ఎచ్) అని కూడా పిలుస్తారు పురుగులు పిల్లలలో ఆరోగ్య సమస్యలు సృష్టిస్తాయి వాటి ప్రభావాలు వెంటనే కనిపించకపోయినప్పటికీ వారు ఆరోగ్యం విద్య మరియు మొత్తం జోక్యం చేసుకోవచ్చు. వారికి తెలియ కుండానే పురుగులను చాలా కాలం పాటు మోయగలరు. మానసిక శారీరక ఆరోగ్యానికి ఆటంకాలు ఆటంకం కలిగించే లక్షణాలు మాత్రం కనిపిస్తాయి అందువల్ల అనారోగ్యంగా కనిపించినప్పటికీ పిల్లలందరికీ చికిత్స చేయడం అవసరమని భావించారు మరియు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఈ కారణం చేతనే అమల్లోకి వచ్చింది ప్రపంచ ఆరోగ్య సంస్థనివేదికప్రకారంభారతదేశంలో దాదాపు 241 మిలియన్ల మంది పిల్లలు ఈ పురుగుల వారిన పడి ఉన్నారు జాతీయ నులిపురుగులనివారణదినోత్స వం మొదట 10 ఫిబ్రవరి 2015 లో ప్రారంభించారు జాతీయ నులి పురుగుల దినోత్సవం 2024 ప్రాముఖ్యతను, నులిపురుగుల దినోత్సవం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు పురుగులు పిల్లల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితంచేయడమే కాకుండా పిల్లల చదువు పై కూడా ప్రభావం చూపుతాయి. ఈ పరిస్థితుల్లో బాధపడు తున్న పిల్లలు తరచుగా తక్కువ బరువు కలిగి ఉంటారు ఎదుగుదల కుంటుపడుతుంది.జాతీయ నులపురుగుల నిర్మూలన దినోత్సవం దేశవ్యాప్తంగా ప్రజల దృష్టిని పురుగుల ఇన్ఫెక్షన్ వైపు ఆకర్షిస్తుంది. మరియు పని ఇన్ఫెక్షన్ పూర్తిగా తొలగించడంలో భాగం కావాలని వారిని కోరింది.వీటి నివారణకు ఆల్బెండొజోల్ అనే మందును ఆశావర్కర్లు ,అంగన్వాడీ టీచర్లు ఒకటి నుంచి19సంవత్సరాల లోపు పిల్లలకి పంపిణీ చేస్తారు. ఖాళీ కడుపులో ఈ మాత్రను వేయరాదు. తీవ్ర అనారోగ్యం తో ఉన్న పిల్లలకు కూడా ఇది వేయకూడదు. సామూహిక నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాలు పిల్లల్లో పురుగుల ప్రాబల్యాన్ని గణనీయం గా తగ్గిస్తాయని తేలింది. ఇది వారి శారీరక ఆరోగ్యం పోషక ఆహార స్థితిని మెరుగుదలకు అర్పిస్తుంది నులిపురుగులు ఉన్నట్టయితే కడుపులో ఉబ్బసం అసౌకర్యం తిమ్మిరి వంటి ఏర్పడతాయి ఖర్చుగా వచ్చే వారం ఇన్ఫెక్షన్లు మీ శక్తినిహరించి మీరు బలహీనంగా, మరియు తొందరగా అలసిపోతారు కొన్నిసార్లు పిల్లల్లో ఆకలి తగ్గడం అనేది పేగు పురుగుల ఇన్ఫెక్షన్లకు సాంకేతం పురుగులు పోషకాలకు శోషణకు ఆటంకం కలిగిస్తాయి ఇది రక్తహీనత పెరుగుదలమంద గించడం మరియు ఇతర ఇబ్బం దులు వంటి లక్షణాలకు దారితీస్తుంది కొన్ని సందర్భాల్లో వారం ఇన్ఫెక్షన్లు దద్దుర్లు దురద లేదా చర్మ సమస్యలుగా కనిపిస్తాయి వీటిని పిల్లలు మింగనానికి ముందు టాబ్లెట్ ను పూర్తిగా నమలడానికి ప్రోత్సహించడానికి మింగడానికి సహాయం చేయడానికి అవసరమైన నీటిని అందించండి అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో పరిశుభ్రతతో పాటు పరిశుభ్రమైన నీటిని అందించాలి అలర్జీ ఉన్న పిల్లలకు ఆల్బెండజలు ఇవ్వకండి తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న పిల్లలు తీవ్రమైన విరేచనాలు లేదా వాంతులు అనుభవిస్తారు గర్భిణీ స్త్రీలు లేదా తల్లిపాలిస్తున్న స్త్రీలు కూడా ఇవ్వవద్దు మందులు తీసుకున్న తర్వాత పిల్లవాడు ఏదైనా తీవ్రమైన లేదా దీర్ఘకాలిక దుష్ప్రభావాలను అనుభవిస్తే వైద్యుల సలాహా తీసుకోండి పై మార్గదర్శక సూత్రాలను అనుసరించి నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేద్దాం ఇవే కాకుండా చెప్పండి కూరగాయలను ఉడికించి తినాలి చిరుతిళ్లు తినేటప్పుడు ఆలోచించండి పూర్తి పరిశుభ్రతపై నియంత్రణ కోసం వంట గదిలో పరిశుభ్రతతో పాటు చేతుల పరిశుభ్రత మీ తాగునీటి పరిశుభ్రత గోళ్ళ సంరక్షణ విషయాలు నేలను,ఇంట్లోని పరిసరాలను మరియు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి.మరి ప్రస్తుత పాఠశాలలు,మరుగుదొడ్లు,నిర్వహణ ,పరిశుభ్రమైన నీరు అందించుట లో కృషి చేయాలి